నేటి దినపత్రిక
# సూర్య
www.suryatelugudaily.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, మహబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ
ఆదివారం | 18 | ఫిబ్రవరి | 2024 | పేజీలు : 10




## జాతర భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

ఆర్ డబ్ల్యుఎస్, విద్యుత్ శాఖతో అధికారులతో సమీక్ష

పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క



2లో



# జగమేలే తల్లుల కోసం..
# ఎదురుచూస్తున్న భక్తజనం

- ఇప్పటికే 40 లక్షలకుపైగా భక్తుల మొక్కులు
- మేడారం ఆరు కిలోమీటర్ల పరిధిలో భక్తుల విడిది
- మేడారంలో లక్షకుపైగా వ్యాపార సముదాయాలు
- జంపన్న వాగు పుణ్య స్థానాలతో పులకిస్తున్న భక్తులు

ములుగు, సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 17 (మేజర్ న్యూస్)...


మేడారం సమ్మక్క సారలమ్మ జాతర కోసం భక్తజనం తపించిపోతున్నారు. ఈ నెల 21 నుండి 24 వరకు అంగరంగ వైభవంగా చిలకల గుట్ట నుండి మేడారం గద్దెను అధిష్టించి సమ్మక్క తల్లి, కన్నెపల్లి నుండి సార్లమ్మ తల్లి, పడగిద్దరాజు గోవిందరాజుల ఆగమనం కోసం కొట్లాదిమంది భక్తులు ఎదురుచూస్తున్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మాగసిద్ధ పౌర్ణమి రోజు వనం నుండి జనంలోకి చేరే సమ్మక్క



సారలమ్మ తల్లులకు మొక్కులు చెల్లించడం ఆనవాయితీగా వస్తుంది. అయితే ఆదివాసి గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా గుడి, గోపురం లేకుండా అర్చన, అభిషేకం లేని జాతరగా ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరు దక్కించుకున్న మేడారం మిగతా 2లో..

---

## మేడారం కోసం
# స్పెషల్ ట్రైన్



మేడారం, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్: మేడారం సమ్మక్క సారక్క జాతర కు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు స్పెషల్ ట్రైన్ నడిపేందుకు సిద్ధం అయ్యారు. కాగజ్ నగర్ - వరంగల్ మధ్య ఈ నెల 21 నుంచి 24 వరకు నాలుగు రోజుల పాటు ట్రైన్‌ను నడపనున్నారు. ఈ మేరకు రైల్వే మిగతా 2లో..

# మహాలక్ష్మి @ మేడారం

- మహాలక్ష్మి పథకం ద్వారా జాతరకు వచ్చే మహిళ భక్తులకు ఉచిత ప్రయాణం
- జాతరకు వచ్చే భక్తుల కోసం 6000 ప్రత్యేక బస్సులు
- 60 ఎకరాలతో ఆర్టీసీ బస్టాండ్
- ఆర్టీసీ బస్టాండ్ ను ప్రారంభించిన మంత్రి సీతక్క

2లో



## మేడారంకు
# హెలికాప్టర్ సేవలు




మేడారం , ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ : మేడారం జాతరలో భక్తులు హెలికాప్టర్ సేవలను వినియోగించు కోవచ్చు. తంబి ఏవియేషన్ మేడారం జాతర భక్తులకు హెలికాప్టర్ పై విహరించే అవకాశాన్ని కల్పించింది. ఈ నెల 21 నుంచి 24 వరకు ఈ హెలికాప్టర్ సర్వీసులు అందుబాటులో ఉంటాయని సంస్థ తెలిపింది. హనుమకొండ నుంచి మేడారం హెలిప్యాడ్ వరకు వెళ్లి వన దేవతలను దర్శించుకుని తిరిగి వచ్చేందుకు మొత్తం ఆరుగురికి 28,999 టికెట్ ధరగా నిర్ణయించారు. హైదరాబాద్ లేదా ములుగు నుంచి మేడారం జాతర కు వెళ్లి వచ్చేందుకు మిగతా 2లో..

## మహాలక్ష్మి @ మేడారం




ములుగు ప్రతినిధి/తాడ్వాయి ఫిబ్రవరి 17 మెజర్ న్యూస్ సూర్య: మేడారం జాతర కోసం ప్రత్యేకంగా అరవై ఎకరాల స్థల విస్తీర్ణం లో బస్ స్టాండు ప్రాంగణాన్ని మంత్రి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,ఎస్పీ శబరిష్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతర మేడారం సమ్మక్క సారలమ్మ జాతర కు ఆర్టీసీ ప్రత్యేకంగా ఆరు వేల బస్ లను నడపడానికి సిద్దంగా ఉందని, మహాలక్ష్మి పథకం ద్వారా జాతరకు మహిళ భక్తులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి భక్తుల రద్దీ దృష్ట్యా ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత జాతర తో పోలిస్తే ఈ సారి జాతరకు ఎక్కువ మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని,భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండేందుకు అరవై ఎకరాల స్థల విస్తీర్ణం లో సువిశాల బస్ స్టాండ్ ప్రాంగణం ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ నెల 18 తేదీ నుంచి 25 వ తేదీ వరకు భక్తులకు ప్రత్యేక బస్సు లు అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ, ఏటూరు నాగారం అదనపు ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ , వరంగల్ ఆర్ ఎం శ్రీలత, స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మేడారం కోసం స్పెషల్ ట్రైన్

మొదటి పేజీ తరువాయి..

అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. సికింద్రాబాద్ - వరంగల్ మధ్య రైలు 5 రోజుల పాటు , నిజామాబాద్ నుంచి వయా సికింద్రాబాద్ - వరంగల్ మధ్య రైలు 4 రోజుల పాటు నడవనున్నాయి. కాగజ్ నగర్ నుంచి వరంగల్‌కు మరో ప్రత్యేక రైలు అందుబాటులో ఉంటుంది. కాగజ్ నగర్ నుంచి ఉదయం 5.30 గంటలకు బయలుదేరి 10 గంటలకు వరంగల్ చేరుకుంటుందని వెల్లడించారు. మళ్లీ వరంగల్ నుంచి మధ్యాహ్నం 12 గంటలకు రైలు బయలు దేరి సాయంత్రం 4 గంటలకు కాగజ్ నగర్ చేరుకుంటుంది. మేడారం వెళ్లే భక్తులకు ఈ ట్రైన్ ఎంతో ఉపయోగకంగా ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

## మేడారంకు హెలికాప్టర్ సేవలు

మొదటి పేజీ తరువాయి..

కూడా సేవలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. మేడారం జాతరను గగనతలం నుంచి తిలికించేందుకు వీలుగా హెలికాప్టర్ జాయ్ రైడ్ ను కూడా ఏ ర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు ఒక్కరికి రూ. 48వందలు వసూలు చేస్తారు.

## జాతర భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

తాడ్వాయి ఫిబ్రవరి 17 మెజర్ న్యూస్ సూర్య: మేడారం జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు.శనివారం మేడారం హారిత హొటల్ లో అర్ డబ్లు ఎస్, ఎలక్ట్రిసిటీ అధికారుల తో మంత్రి సమీక్ష సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు జరిగే సమ్మక్క,సారలమ్మ జాతర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. త్రాగు నీటి కొరత లేకుండా చూడాలన్నారు. టాయిలెట్స్ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని మరుగుదొడ్ల ఉన్నచోట ప్లాస్టిక్ బకెట్స్ ను అదనంగా ఏర్పాటు చేయాలన్నారు.పార్కింగ్ ప్రదేశాలు, మరుగుదొడ్లు లను సూచించేందుకు బోరడ్స్ ఏర్పాటు చేయాలని మంచినీటి సరఫరాకై ఏర్పాటు చేసిన ట్యాన్కుల్లో వాటర్ నొిడుగా ఉండేలా ఎప్పటి కప్పుడు పర్య వెక్షించలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శబరిష్, అదనపు కలెక్టరు శ్రీజ, ఆర్ డి ఓ సత్య పాల్ రెడ్డి, ఆర్ డబ్లు ఎస్, ఎలక్ట్రిసిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగమేలే తల్లుల కోసం..

# ఎదురుచూస్తున్న భక్తజనం



మొదటి పేజీ తరువాయి..

జాతరకు దేశం నలుమూలల నుండి పలు రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు మేడారం చేరుకుంటారు. విదేశాల్లో స్థిరపడ్డ భారతీయులు సైతం మేడారం జాతరకు వెళ్లి మొక్కులు చెల్లించుకోవడం ఏళ్ల తరబడి ఆనవాయితీగా వస్తుంది. అత్యంత వైభవంగా మహిమాన్విత తల్లులుగా చరిత్ర మేడారం జాతర. మరో రెండు రోజులు మాత్రమే గడువు ఉండగా ఇప్పటికే పెద్ద ఎత్తున మేడారం జాతర కోసం భక్తులు విడిది చేశారు. మేడారం చుట్టుపక్కల ఆరు కిలోమీటర్ల పరిధిలో భక్తజన సందోహం కనిపిస్తుంది. భక్తుల కోసం చుట్టుపక్క గ్రామాలైన రెడ్డిగూడెం, కొత్తూరు, కన్నెపల్లి, ఊరటం, ఏలుబాక తదితర గ్రామాల్లో విడి కేంద్రాలను ఆయా గ్రామస్తులు ఏర్పాటు చేశారు. సుమారు లక్షకుపైగా వ్యాపారులు మేడారం తరలివచ్చే కోట్లాదిమంది భక్తులకు సౌకర్యాల కోసం దుకాణ సముదాలను ఏర్పాటు చేసుకున్నారు. ఏది ఏమైనా మేడారం జన జాతర జగమేలే తల్లుల ఆగమనం కోసం భక్తజనం ఎదురుచూస్తున్నారు.



### ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలు

# పకడ్బందీగా నిర్వహించాలి

### పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాల

### నిఘా తప్పని సరిగా ఉండాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి17, మేజర్ న్యూస్: ఇంటర్మీడియట్, పదో తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహిం చాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్షరెన్స్ హాల్ లో ఈనెల 28 తేదిన ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ , మార్చి 18 నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణ పై వివిధ శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ , పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణ కు అధికారులు ఏర్పాట్లు సిద్దం చేయాలన్నారు. సమస్యాత్మక పరీక్ష కేంద్రా లను గుర్తించి అక్కడ పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలీస్ భద్రత పటిష్టంగా ఉండాలని, పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాల నిఘా తప్పని సరిగా ఉండాలని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి పొరపాట్లు జరగకుండా అన్ని ఏర్పాట్లు సిద్దం చేయాలని ఆదేశించారు. అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆ శాఖ అధికారులకు సూచించారు. ఈనెల 26వ తేదిన పరీక్షల నిర్వహణ పై విద్యా శాఖ, పోలీస్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి గోపాల్ మాట్లాడుతూ ఈనెల 28 వ తేది నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సహకరించాలని కోరారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ను నిర్వహించే పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాల తరలింపు సమయంలో పోలీస్ భద్రత కావాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య సదుపాయం కల్పించాలని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, విద్యార్థుల కోసం ఆర్టిసి అధికారులు బస్సు సౌకర్యాలు కల్పించాలన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారి డాక్టర్ ఎండి అబ్దుల్ హై మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 12033 మంది విద్యార్థులు పదో తరగతి వార్షిక పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. పదో తరగతి వార్షిక పరీక్షల కోసం 68 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వివిధ శాఖల అధికారుల సమన్వయంతో పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్దం చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి, అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ మదన్ మోహన్ రావు, జిడబ్ల్యూఎంసి డిప్యూటి కమిషనర్ రవీందర్, ఏసిపి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పవిత్ర గంగానదీ జలంతో జలఅభిషేకం

**శంతన్ రామరాజు ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం**

**బీసీ కులగణన నేపథ్యంలో హర్షం వ్యక్తం చేసిన బీసీ సమాజం**

**టపాసులు కాల్చి సంబురాలు చేసుకున్న బీసీ నేతలు**

**కాంగ్రెస్‌తోనే బీసీల అభివృద్ధి**



మహబూబాబాద్,టౌన్ ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ (సూర్య) :జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి,మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు స్థానిక ఇందిరా గాంధీ సెంటర్లో శనివారం సంబురాలుచేసుకున్నారు.తొలుత తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చితపటానికి వినూత్నంగా పవిత్ర గంగానదీ జలంతో అభిషేకం నిర్వహించారు. అనంతరం టపాసులు కాల్చి సంబురాలు చేసుకున్నారు.ఎస్సి,ఎస్టీ,బీసీ మైనార్టీ వర్గాల నేతలు పాల్గొన్నారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ డెబ్బైయ్యేండ్ల స్వతంత్ర భారతంలో బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడ్డారన్నారు. ఈనేపథ్యం లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా బీసీ కులగణనకు పచ్చజెండా ఊపడం బీసీల పట్ల ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందన్నారు. సమాజంలో సగానికిపైగా ఉండి ఉత్పత్తి శ్రేణి వర్గాలుగా రాష్ట్రానికి ఆర్థిక వెన్నముకగా ఉన్న బీసీలను బీఆరెస్ సర్కార్ మోసం చేసిందని ఆగ్రహం వెళ్లగక్కారు.ప్రస్తుత బీసీ కులగణన ద్వారా విద్య,వైద్య,రాజకీయ,పదోన్నతి రంగాల్లో అనూహ్యమైన మార్పులు సంభవిస్తాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం బీసీల ప్రాబల్యం పెరుగుతుందన్నారు.బీసీ సబ్ ప్లాన్ నిధులతో అట్టడుగు కులాలకు న్యాయం జరుగుతుందని ఆకాంక్షించారు.ఇటు బిఆర్ఎస్ అటు బీజేపీ ప్రభుత్వాలు బీసీ కులగణన చెయ్యకుండా తీవ్ర అన్యాయం చేసాయని దుయ్యబట్టారు.రాష్ట్ర బడ్జెట్లో ఏనాడూ ఆరువేల కోట్లు మించి నిధులు కేటాయించని బీఆరెస్ కాంగ్రెస్ పై విమర్శలు చెయ్యడం సిగ్గుచేటని అభివర్ణించారు.మోచేతికి బెల్లం పెట్టి నాకిచ్చిన చందంగా ఊరికి ఒకరిద్దరికి లక్ష చొప్పున బీసీ బంధు ఇచ్చి బీసీలను బిచ్చగాళ్లను చేసిన ఘనత బిఆర్ఎస్ దే అన్నారు.2015 ఆగస్టు 19 న జరిగిన తెలంగాణ మహాసర్వే వివరాలు బిఆర్ఎస్ పార్టీ ఈ రాష్ట్రాన్ని దోచుకోని దాచుకోవడానికి మాత్రమే ఉపయోగించుకుందని ఆరోపించారు. ఆరు గ్యారంటీలతో ప్రజాపాలన సాగిస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు కడుపుల్లో పెట్టిచూసుకుంటున్నారన్నారు.మానుకోట ఎమ్మెల్యే డా. భూక్య మురళీ నాయక్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు బండోజు ఉపేంద్రాచారి,ఆరుద్ర వెంకటా చారి, నారాయణ్ సింగ్,మహ్మద్ అసిఫ్,పిండ్రాల రాందాసు, రామరాజు ఉపేందర్ పటేల్,జహీరుద్దీన్,గుండోజు దేవేందర్, సిరిపురం వీరన్న,గుంజె హన్మంతు, గాండ్రాతి మల్లేష్,తోట సురేష్,అలువాల లాలయ్య, వాసు,మైదం వీరన్న,నాళ్ల,ఆవేత్ కుమార్ పటేల్, ఖాజా,జియా, బాబు,నవీన్ తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు




కేసముద్రం, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం మండల పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్త్ డే కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పంపిణీ చేశారు.అనంతరం ఎంపీపీ ఓలం చంద్రమోహన్, మండల పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం కొరకు కేసీఆర్ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని కొనియాడారు.తెలంగాణ కోసం దేశంలో ఉన్న అన్ని పార్టీలను ఒప్పించి, మెప్పించి రాష్ట్రం సాధించారని అన్నారు. కేసీఆర్ నాయకత్వం లో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ గా తయారు అయిందని,సంక్షేమం, అభివృద్ధి అంటే ఏమిటో ప్రజలకు పరిచయం చేసిన మహా నేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు.కేసీఆర్ చేసిన ఉద్యమం భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తి దాయకమని ఎంపీపీ ఓలం చంద్రమోహన్, మండల పార్టీ అధ్యక్షులు మహమ్మద్ నజీర్ అహ్మద్ అన్నారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం ఏఎంసి డైరెక్టర్ జాటోత్ హరీష్ నాయక్, టౌన్ పార్టీ అధ్యక్షులు గుగులోత్ వీరునాయక్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సట్ల వెంకన్న, ఎంపీటీసీ ఆగే మంజుల వెంకన్న, మాజీ సర్పంచులు ఈసం లక్ష్మీనారాయణ, గంధసిరి సోమన్న, మండల అధికార ప్రతినిధి మోడెం రవీందర్ గౌడ్,మండల పార్టీ ఉపాధ్యక్షుడు పనికిర కొమురమల్లు, మండల యూత్ అధ్యక్షుడు,సోషల్ మీడియా అధ్యక్షుడు శతకోటి నరేష్,టౌన్ పార్టీ ఉపాధ్యక్షుడు మిట్ట గడుపుల మహేందర్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్, బానోత్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కుల గణన తీర్మాన ఆమోదం చరిత్రాత్మక నిర్ణయం

## మోకుదెబ్బ రమేష్ గౌడ్



నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ):తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బీసీ కుల గణన తీర్మానం ప్రవేశ పెట్టి ఆమోదింప చేయడం చారిత్రాత్మక నిర్ణయమని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు . పట్టణం లోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద మోకుదెబ్బ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బీసీ తీర్మానం పట్ల శనివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలైనా బీసీ ల బతుకులు మారలేదన్నారు. దేశ జనాభాలో అరవై శాతం ఉన్న బీసీలు విద్య, వైద్య, ఆర్థిక, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని ఆయన ఆవేదన వ్యకం చేశారు.కుల గణన లెక్కలు రాగానే బీసీ ల పంచాయతీ రాజ్ రిజర్వేషన్లను 22 నుంచి 42 శాతానికి పెంచాలన్నారు. బీసీ గురుకులాలకు సొంత భవనాలు, విద్యార్థుల కు స్కాలర్షిప్ లు, ఫీజు రియంబెర్స్ మెంట్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే జెడ్పిటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో స్థానిక సంస్థల్లో ప్రకటించిన విధంగా బీసీ 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న బీసీ కుల గణన తీర్మానం విజయవంతం చేయుటకు వెంటనే సర్వే చేపట్టాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా నాయకులు శీలం వీరన్న గౌడ్, జూలూరి హరిప్రసాద్ గౌడ్, సొల్తీ సాంబయ్య గౌడ్, నాంపల్లి వెంకట్ గౌడ్, జునూరి నరేష్ గౌడ్, కల్లెపు వెంకట్ గౌడ్, జనగాం మల్లికార్జున్ గౌడ్, నవీన్ గౌడ్, రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేసిఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బిఆర్ఎస్ మండల కన్వీనర్, వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు బాల్నె వెంకన్నలు కేక్ కట్ చేసి మంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ అబ్దుల్ గఫార్, మాజీ జడ్పిటిసి జున్ను తుల రామ్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుండె మల్లయ్య, మాజీ ఎంపిటిసి మాదాసి కుమార స్వామి, బిఆర్ఎస్ మండల సోషల్ మీడియా ఇన్చార్జి బోడ మురళి నాయక్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కందకట్ల సాంబయ్య, గట్ల కృష్ణయ్య, పింగిలి లక్ష్మారెడ్డి, ఎడ్ల మల్లయ్య, సుంకరి సన్ని, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులచే జ్ఞాన సరస్వతి విగ్రహ ప్రతిష్ట ఏర్పాట్లు



పర్వతగిరి (ఫిబ్రవరి 17) సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు జ్ఞాన సరస్వతి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించనున్నట్లు 1987 -88 సంవత్సరం విద్యార్థులు తెలిపారు. ఈ మహోత్సవానికి పూర్వ విద్యార్థులు పాక రమేష్ చీమల బిక్షపతి ఏకాంతం గౌడ్ ఆధ్వర్యంలో జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులకు అనుమతి కోరినారు. అదేవిధంగా స్కూల్లోని ఉపాధ్యాయులు విద్యార్థులు హాజరుకావాలని ఆహ్వానాన్ని అందించారు. ఈ ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని ఈనెల 19వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 1987 -88 సంవత్సరపు పదవ తరగతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## కెసిఆర్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన

**మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు**



మహబూబాబాద్,టౌన్ ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ (సూర్య): పట్టణం లోని బీఆర్ఎస్ పార్టీ అధినేత,మాజీముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలును శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేసీఆర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గద్దె రవి,ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్,బోనగిరి గంగాధర్, కర్పూరపు గోపి,చిదిరాల శరత్,గుండ్లపెల్లి వీరేందర్,ఎడ్ల శ్రీనివాస్, అలాజ్పూర్ కృష్ణ,శ్రీకాంత్,శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వికాస పిల్లల జన్మదిన వేడుకలకు హాజరైన ఝాన్సీ రాజేందర్ రెడ్డి



తొర్రూర్ ఫిబ్రవరి 17మేజర్ న్యూస్ (స్సూర్య ): సేవా కార్యక్రమాల లో ముందుండే బాల వికాస్ తొర్రూర్ పట్టణం లోని లయన్స్ క్లబ్ భవనం లో యేర్పాటు చేసిన బాల వికాస 17వ సానుభూతి మహిళా మహాసభ లో కార్యక్రమంలో పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు పాల్గొన్నారు.వికాస పిల్లల జన్మ దిన వేడుకలకు, మహిళా సబల సందర్భంగా కేక్ కట్ చేసి పిల్లల కు శుభాకాంక్షలు తెలిపిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు. సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ బఆలవఇకఆస సేవలు అమోఘం,అని, ఈ సంస్థ గురించి యెంత చెప్పినా తక్కువే అని కొనియాడారు.ఇలాంటి సేవాకార్యక్రమాల మరెన్నో చేయాలని ఆకాంక్షించారు.సేవ చేయడంలో ఉన్న తృప్తి మరెక్కడ దొరకదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ .ఎంపీపీ. శ్యామ్ సుందర్ రెడ్డి, తొర్రూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, సోమ .రాజశేఖర్ ,మండల అధ్యక్షులు .మంచు .సంతోష్, ముద్దసాని .సురేష్, కృష్ణారెడ్డి, బాలవికాస్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అపర భగీరథుడు కేసీఆర్ జన్మదిన వేడుకలు

### బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కేసీఆర్ గారి జన్మదిన వేడుకలు



తొర్రూర్ ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ సూర్య: తొర్రూర్ పట్టణం లో తెలంగాణ పోరాట యోధుడు అపర భగీరథుడు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు బి. ఆర్ .ఎస్ పార్టీ అధ్యక్షులు అయిన ప్రస్తుత ప్రతిపక్ష నేత కల్వకుంట్ల. చంద్రశేఖర రావు, గారి 70 జన్మదినం సందర్భంగా తొర్రూర్ బి ఆర్ ఎస్ మండల పార్టీ ఆఫీసులో మండల పార్టీ నాయకులు అధ్యక్షులు పసుమర్తి సీతారాములు గారు కేక్ కట్ చేసి కే.సి.ఆర్ గారి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి అట్టహాసంగా చేసినారు .గౌరవ కే.సీ.ఆర్ గారు వంద సంవత్సరములు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరినారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటి .చిన్న అంజయ్య ,జడ్పిటిసి. మంగళపల్లి .శ్రీనివాస్ ,తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ .మంగళపల్లి. రామచంద్రయ్య ,వైస్ చైర్మన్, జినుగు. సురేందర్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్, యెన్నంనేని .శ్రీనివాసరావు, మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు .అనుమాండ్ల. దేవేందర్ రెడ్డి ,మండల పట్టణ కార్యదర్శులు నల్ల మాస ప్రసాద్ కుర్ర శ్రీనివాస్ దొంగర్ శంకర్ ,కర్నే .నాగరాజు తొర్రూర్ పట్టణ కౌన్సిలర్లు వివిధ గ్రామాల అధ్యక్షులు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు మరియు యువత టిఆర్ఎస్ సోషల్ మీడియా సభ్యులు పాల్గొన్నారు

## నూతన ఎంపీడీవోకు సన్మానం



పర్వతగిరి (ఫిబ్రవరి 17) సూర్య న్యూస్: ఫోటో పర్వతగిరి నూతన ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా కలిసిన మండల నాయకులు. పర్వతగిరి మండల నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన మాలోత్ శంకర్ నాయక్ గారిని ఈరోజు మర్యాదపూర్వకంగా మండల నాయకులు కలిసి పూలగుచ్ఛంతో ఆహ్వానించారు అదేవిధంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల ఎంపీపీ లూనవత్ కమల పంతులు వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, జడ్పీ కో ఆప్షన్ సర్వర్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు మోహన్ రావు, కొల మల్లయ్య,సూర రమేష్, మాడుగుల రాజు, భూక్యా భాస్కర్ మలోత్ కాంతమ్మ కో ఆప్షన్ ఎంపిటీసీ షబ్బీర్ అలీ మాజీ ఏఎంసి డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం గౌడ్ తదతరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



మహబూబాబాద్,టౌన్ ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ (సూర్య): పట్టణంలోని స్థానిక ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయం లో తక్కేళ్లపల్లి రవీందర్ రావు ఆదేశాల మేరకు కెసిఆర్ 70వ పుట్టిన రోజు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మంగళంపల్లి కన్నా,జెరిపోతుల వెంకన్న బానోత్ రవికుమార్, పుచ్చకాయల రామకృష్ణ, అయిలి సంతోష్ గౌడ్, నరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



ఆత్మకూరు ఫిబ్రవరి 17, (సూర్య న్యూస్): మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను ఆత్మకూరు మండల కేంద్రంలో బి ఆర్ఎస్ నాయకులు శనివారంఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భరాస గ్రామపటి అధ్యక్షులు పాపని రవీందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వృద్ధులకు పిల్లలకు స్వీట్లు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో, తెలంగాణ అభివృద్ధిలో కెసిఆర్ ఏ న లేని సేవలందించారని ఆయన అన్నారు. అభివృద్ధి ధ్యేయంగా సంక్షేమమే లక్ష్యంగా కెసిఆర్ పనిచేశారని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రేవూరి,సుధాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంతాల కేశవరెడ్డి, పిఎసిఎస్ సొసైటీ డైరెక్టర్ నత్తి సుధాకర్, వీర్ల వెంకటరమణ కాప్షన్ సభ్యులు ఎండి అంకుస్, వంగాల భగవాన్ రెడ్డి , టిఆర్ఎస్ నాయకులు పెరుమాళ్ళ బిక్షపతి, రేవూరి సంపత్ రెడ్డి, నత్తి సుధాకర్ , డాక్టర్ పైడి, భాష బోయిన సాగర్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వయం స్వపరిపాలన దినోత్సవం



పర్వతగిరి( ఫిబ్రవరి 17 )సూర్య న్యూస్: మండల కేంద్రంలోని విశ్వ జెనిత్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో స్వయం స్వపరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఓ గా అఫిజా ,ఎం ఈ ఓ గా యాస్మీన్ ప్రిన్సిపల్ గా వైష్ణవి బాధ్యతలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 48 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ ఎర్రబెల్లి హరికుమార్ మాట్లాడుతూ 'క్రమశిక్షణ యే ఉన్నతవిద్యకు దారి' అని విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌కు ఆత్మీయ వీడ్కోలు



మహబూబాబాద్,టౌన్ ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ గా కటంగూరి ప్రసన్న రాణి రెండున్నర సంవత్సరాలు విజయవంతంగా బాధ్యతలు నిర్వహించి బదిలీపై సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ గా వెళ్తున్న సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి అధ్యక్షతన కమిషనర్ కు ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభ నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ ప్రసన్న రాణిని చైర్మన్,వైస్ చైర్మన్,ఫ్లోర్ లీడర్లు,వార్డు కౌన్సిలర్లు ఘనంగా సన్మానించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ గా ఉత్తమ సేవలు అందించి పట్టణ అభివృద్ధికి కృషి చేసి,పారిశుద్ధ్య నిర్వహణలో అధికారులను సమన్వయం చేసుకుంటూ పట్టణ పరిశుభ్రతకు కృషి చేసారని అలాగే వివిధ విభాగాల్లో మహబూబాబాద్ మున్సిపాలిటీకి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మున్సిపాలిటీ అవార్డులు రావడం కొరకు కృషి చేసారని వారి సేవలు మరువలేనివని అన్నారు.ఈ కార్యక్రమంలో నూతన కమిషనర్ నోముల రవీందర్ యాదవ్,వైస్ చైర్మన్ ఎండి ఫరీద్,జెడ్పి సిఈఓ రమాదేవి,ఫ్లోర్ లీడర్లు చిట్యాల జనార్ధన్,అజయ్ సారధి,కౌన్సిలర్లు గద్దె నీరజ రవి,పోతురాజు రాజు, యాళ్ల పుష్పలత,బి నీరజ, కర్పూరపు పద్మ,కో అప్షన్ సభ్యులు దార ఉషరాణి,మేనేజర్ శ్రీధర్,టీపిఓ నవీన్ ఎఈ సురేష్,మెప్మా డిఎంసి విజయ,సానిటరీ ఇన్స్పెక్టర్లు శ్రీహరి,రాజేష్,మున్సిపల్ కార్యాలయ సిబ్బంది,మెప్మా ఆర్పీలు,మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భద్రకాళి అమ్మ వారిని దర్శించుకున్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్ రావు



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్ రావు శనివారం భద్రకాళి అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్ రావును దేవాలయ కార్యనిర్వహణాధికారి శేషు భారతి , ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుల మహదాశీర్వచం నిర్వహించి అమ్మ వారి ప్రసాదం అందచేశారు.

### రామప్ప దేవాలయాన్ని దర్శించుకున్న ప్రభుత్వ సలహాదారు

రామప్పను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హార్కరా వేణుగోపాల్ రావు శనివారం సందర్శించి స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఆయన వెంట ఆర్టిసి మాజీ జోనల్ చైర్మన్ ఎస్. జగన్మోహన్ రావు, లేబర్ అడ్వైజరీ బోర్డు మాజీ సభ్యులు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



# ఎంపి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తా



### పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి

మొలుగూరికి శుభాకాంక్షలు తెలిపిన పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ

పరకాల, ఫిబ్రవరి 17, సూర్య న్యూస్: పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తానని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. శనివారం మొలుగూరి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నేతలు, సమన్వయ కర్తల కమిటీ సభ్యులు మొలుగూరి బిక్షపతి ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తను కలుపుకొని పోతూ పరకాల నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్రెడ్డి ఆధ్వర్యంలో మొలుగూరి సలహాల మేరకు పరకాలలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఈర్ల చిన్న, మాజీ ఎంపిపి ఒంటేరు రాంమూర్తి, చిన్నాల గోనాథ్, పోరండ్ల వేణు, ఒంటేరు శ్రవణ్, సూరా సతీష్, చందుపట్ల రాజిరెడ్డి, కొలుగూరి రాజేశ్వర్ రావు, రంజాన్ అలీ, రాజమౌళి, మేరుగు శ్రీశైలం, గడ్డం శివ, సాబీర్, ఏకు బొబ్బిలి, తిరుపతి రావు, కిషోర్, బాబు తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

పరకాల, ఫిబ్రవరి 17, సూర్య న్యూస్: కేసీఆర్ జన్మ దిన వేడుకలు శనివారం పరకాల పట్టణంలో బీఆర్ పట్టణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మడికొం డ శ్రీను ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలోని పలు వార్డులలోని ఆలయాలలో, చర్చి , మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతిని ధులు, సమన్వయ కమిటీ సభ్యు లు, సినియర్ నాయకులు, వార్డు కమిటీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సదస్సును విజయవంతం చేయాలి

### టిఈఏ గోవిందు నవీన్



పరకాల ,ఫిబ్రవరి 17, సూర్య న్యూస్: ఆదివారం రోజున హైద రాబాద్ లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం లో జరిగే అఖిలభారత ప్రభుత్వ ఉద్యోగుల సదస్సు జయప్రదం చేయాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు నవీన్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలు ప్రభుత్వ పాలనలో ఉద్యోగులు అనేక సమస్యలు పరిష్కారం కాకుండా మరుగున పడ్డాయని ఆయన విమర్శించారు. అదేవిధంగా ఉద్యోగుల సంక్షేమమే పరమావధిగా తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ పనిచేస్తుంది. 317 జీవో రద్దు చేయాలి,కొత్త పెన్షన్ విధానాన్ని సీపీఎస్ ను రద్దుపరిచి పాత పెన్షన్ విధానం ఓపిఎస్ విధానం కొనసాగించాలి, ప్రభుత్వ ఉద్యోగులకు సంబందించిన ఈహెచ్ఎస్ హెల్త్ కార్డు పూర్తిస్థాయిలో చికిత్సలు అందించాలని పలు అంశాలపై మాట్లాడటం జరిగిందన్నారు.

## మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శికి వినతి పత్రం అందజేత



కేసముద్రం, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ (సూర్య): మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర పురస్కరించుకొని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కు ఫిబ్రవరి 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు మూడు రోజులు సెలవు ప్రకటించాలని కోరుతూ ఏఐసీటియు కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కంచ వెంకన్న ఆధ్వర్యంలో శనివారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర రావుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కంచ వెంకన్న మాట్లాడుతూ జాతీయస్థాయిలో అత్యంత పెద్ద జాతరైనటు వంటి మేడారం జాతరకు కార్మికులు వెళ్లేందుకు సెలవు ప్రకటించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఏఐకె ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు జాటోత్ బిచ్చా నాయక్, దుగ్గిరాల వెంకన్న, బానోతు శ్రీను, బానోతు పంతులు నాయక్, లాకావత్ శ్రీను, అందే భాస్కర్,మార్కెట్ అధికారులు గ్రేడ్ 3 కార్యదర్శి రాజేంద్రప్రసాద్, గ్రేడరు రాజా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు ఒక్కటే

**తెలంగాణలో 10 స్థానాలలో గెలువ బోతున్నాం**

**కాళేశ్వరం అవినీతి పై సిబిఐ ఎంక్వయిరి చేయించాలి**

**ప్రతి ఇంట్లో బిజేపి అనుబంధ సంఘాల రక్తం ఉంది**

**తెలంగాణ అభివృద్ధికి బిజేపి కట్టుబడి ఉంది**

**మొలుగూరి రాక ముందే నలుగురు కౌన్సిలర్లను గెలిపించుకున్నాం**

**బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి**



పరకాల, ఫిబ్రవరి 17, సూర్య న్యూస్: కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు ఒక్కటే నని బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి అన్నారు. శనివారం పరకాల బిజేపి పట్టణ కార్యాలయంలో బిజేపి పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి పరకాల నియోజకవర్గ బిజేపి కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీప్రసాద్, గుజ్జ సత్యనారా యణ తో కలిసి నిర్వహించిన ప్రెస్ మీట్లో డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి రాక ముందు సిబిఐ ఎంక్వయిరి పెట్టి కాళేశ్వరంపై జరిగిన అవినీతి ని బయట పెడదామని డిమాండ్ చేసిందని మరి ఇప్పుడు సిబిఐ దర్యాప్తు కు ఎందుకు అనుమతి ఇవ్వడం లేదని ప్రశ్నించారు. స్వయంగా కాంగ్రెస్ పార్టీ నేతలే మళ్లీ మోదీ ప్రధాని అవుతారని చెప్పుతున్నారని పేర్కొన్నారు. వరంగల్ ఎంపి స్థానం బిజేపిదేనన్నారు. కొంత మంది వ్యక్తులు బయటకి పోతే పార్టీకి నష్టం ఏమి లేదన్నారు. ఇలాంటి వ్యక్తులు వచ్చి పోవడం కొత్తేమి కాద న్నారు. ఈ నెల 21 వతేదిన కాకతీయ బస్సు యాత్ర కార్యక్రమం భద్రాచ లం నుండి ప్రారంభం అయి పాలకుర్తిలో ముగింపు కార్యక్రమం ఉంటుం దని చెప్పారు. ఈనెల 28న పరకాలకు బస్సు యాత్ర చేరుకుంటుందని బస్సు యాత్రలో జాతీయ నాయకులు పాల్గొంటారని చెప్పారు. తెలంగాణ అభివృద్ధికి బిజేపి కట్టుబడి ఉందని చెప్పారు. కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ బిల్లు పెట్టింది బిజేపి పార్టీ అన్నారు.బిజేపి పార్టీ మీద ప్రజలకు పూర్తి విశ్వాసంఉందని చెప్పారు. తెలంగాణలో 10 స్థానాలలో బిజేపి జెండా ఎగుర వేస్తున్నామని తెలిపారు. మొలుగూరి రాక ముందు పరకాలలో 4 కౌన్సిలర్లను గెలిపించుకున్నామన్నారు. ప్రతి ఇంట్లో సంఘ్, బిజేపి అనుబంధ సంఘాల రక్తం ఉందని బిజేపి ని అంతమొ దిస్తామని అనడం సిగ్గుచేటు అన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరకాలలో ఉన్న సమస్యలపై దృష్టి పెట్టి పరకాలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగం చేస్తే ఉద్యమానికి బిజేపి వెనకాడదని హెచ్చరించారు.

## మొలుగూరి వెళ్లిన బిజేపికి నష్టమేమి లేదు

### డాక్టర్ కాళీ ప్రసాద్ రావు

బిజేపి నుండి మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి వెళ్లిన బిజేపికి వచ్చిన నష్టమేమి లేదని పరకాల బిజేపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు అన్నారు. ఆయన అవసరాల కోసమే బిజేపి పార్టీ లోకి వచ్చి వెళ్లి పోయాడని ఎద్దేవ చేశారు. బిజేపి ఒక సైదాంతిక పార్టీ అని ఇలాంటి పార్టీలో ఉన్నందున గర్వ పడుతున్నామని చెప్పారు. రాబోయే ఎన్నికలలో బిజేపి పార్టీని గెలిపించేందుకు బిజేపి కార్యకర్తలు అందరూ నూతన ఉత్తేజంతో ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. అనంతరం కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, మాజీ చైర్మన్ రాజభద్రయ్యలు మాట్లాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి, ముల్క ప్రసాద్, ఇరుసడ్ల సదానందం, గోగుల రాజిరెడ్డి, బిల్ల రమేష్, గాజుల నిరంజన్, కుక్కల విజయ్, కోటి, రాజు, మొలుగూరి శ్రీను, కొమ్మిడి మహేందర్ రెడ్డి, మారేడు కొండ భాస్కరాచారి, ఆకుల రాంబాబు, పిట్ట కిషోర్, ఆకుల శ్రీధర్, వెలిశెట్టి శారదా, పాలకుర్తి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలి

## హెచ్ఎం కోట కనకయ్య



కేసముద్రం,ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి, లక్ష్యాన్ని సాధించి, తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని తాళ్లపూస పల్లి జడ్పీ హైస్కూల్ ప్రధానో పాధ్యాయులు కోట కనకయ్య అన్నారు. శనివారం తాళ్లపూసపల్లి జడ్పీ హైస్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠములు బోధించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో హెచ్ఎం. కోట కనకయ్య మాట్లాడుతూ... విద్యార్థులలో నిగూఢంగా ఉన్న సృజనాత్మ కతను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు.స్వయం పరిపాలన దినోత్సవం లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హెచ్ఎం.కనకయ్య అభినందించారు. కార్యక్ర మంలో డీఈవో గా బి.అభినయ్, ఎంఈఓ గా కె.డేవిడ్ రాజ్, హెచ్ఎం గా జె.కళ్యాణ్ రామ్ వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయనీలు విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీ కుల గణన చేయడం చారిత్రాత్మక నిర్ణయం

**కుల గణనతో బీసీ కులాల కు ఎంతో మేలు**

**సీఎం రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు**

**కాంగ్రెస్ మండలం పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు**



కేసముద్రం, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ (సూర్య): సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల కులగణన చేయడానికి సన్నద్ధులు కావడం చారిత్రాత్మక నిర్ణయం అని కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు అన్నారు. బీసీల కుల గణనకు అసెంబ్లీలో ఆమోదించిన నేపథ్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జ్యోతి రావు పూలే విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మా ట్లాడుతూ..పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వంలో బీసీలను చిన్నచూపు చూసిందని, కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన 70 రోజుల్లోనే బీసీలకు పెద్దపీట వేస్తూ బీసీ కుల గణన చేయాలని అసెంబ్లీలో ఆమోదించడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రభుత్వానికి హృదయపూర్వక నాగేశ్వరరావు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కేసముద్రం పట్టణ అధ్యక్షులు రావుల మురళి,మాజీ జడ్పిటిసి కదిరే సురేందర్, సీనియర్ నాయకులు బండారు దయాకర్,మండల కోశాధికారి చిదురాల వసంతరావు,మండల నాయకులు దామెరకొండ ప్రవీణ్ కుమార్, చిలువేరు సమ్మయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ఓలం రమేష్,యూత్ కాంగ్రెస్ నియోజవర్గం ఉపాధ్యక్షు లు అల్లం గణేష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ రఫి ఖాన్,మాసాడి శ్రీనివాస్,తరాల సుధాకర్, ఎండి నవాజ్ అహ్మద్, చిట్ల సంపత్,బొడ విక్కి,నూకల వెంకటేశ్వర్లు,పోలేపల్లి వెంకటరెడ్డి,కొండ సురేష్, వెలిశాల కమల్,ఎండీ సమీర్, యశ్వంత్ గౌడ్, బనిశెట్టి వెంకటేష్,పబ్బతి సారంగం, పందిరి రాజు, ఎండీ నూరొద్దిన్,బిర్రు యుగెందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి పరీక్షా శిబిరం

తొర్రూర్ .ఫిబ్రవరి .17 .మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ పట్టణంలో హనుమకొండ శరత్ మాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పిటల్ వారిచే ఉచిత కంటి శిక్షణ శిబిరం .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తొర్రూర్ వారి సహకారంతో ఉచిత కంటి పరీక్ష శిబిరం కలదు కావున ఈ సదవకాశాన్ని అందరూ వినియోగించుకోగలరు తేదీ 18 2 24 ఆదివారం ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు చూడబడును ఈ హెచ్ ఎస్ ఆరోగ్య భద్రత జి హెచ్ ఎస్.టి.ఎస్ జెన్కో యప్.సి.యై సింగరేణి ఆరోగ్యశ్రీ మరియు అన్ని ప్రముఖ కంపెనీల ఇన్సూరెన్స్లతో అనుసంధానమైనది ఆపరేషన్ అవసరం ఉన్నవారికి ఉచిత రవాణా వసతి భోజన సౌకర్యం కాలదు వివరాలకు 9133900097 నెంబరు ను సంప్రదించ గలరు . స్థలం విశ్రాంత ఉద్యోగ భవనం తొర్రూర్ ఈ అవకాశాన్ని తొర్రూర్ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోగలరు.

# తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రుడి జన్మదిన వేడుకలు



## మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు నేతృత్వంలో బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కారణజన్ముడిగా..తెలంగాణ జాతిపితగా పేరొందిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, జడ్పిటిసి జోరుక సదయ్య, సర్పంచుల ఫోరం ప్రస్తుత మాజీ మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, వైస్ ఎంపీపీ పోలినేని రాజేశ్వర్ రావులు ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కట్ చేసి..స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడారు. ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చి..తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన స్వాప్నికుడు.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టిన అపర భగీరథుడు..ప్రతి ఇంటికి సంక్షేమం అనే నినాదంతో బంగారు తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా పనిచేసిన కల్వకుంట్ల చంద్రుడు సంపూర్ణ ఆయురారోగ్యాలతో..నిండు నూరేళ్ళు..సుఖ సంతోషాలతో ఉండాలని..ప్రజల దీవెనలతో మళ్లీ ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టాలని ఆ దేవదేవున్ని వేడుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మంద సుధాకర్,



పిడిసిల్ల మాజీ సర్పంచ్ నైనకంటి ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ మొగుళ్ళపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఏలేటి నరసింహ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ పెద్ద కొమటిపల్లి గ్రామ అధ్యక్షులు గడ్డం రాజు గౌడ్, బీఆర్ఎస్ నాయకులు కత్తి రాజు గౌడ్, చిట్యాలవ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ముడుపు రవీందర్, నాయకులు చెక్క శ్రీధర్, పొతంగల్ జనార్ధన్, లడే శివాజీ, మంగలపల్లి శ్రీనివాస్, దేవునూరి కుమారస్వామి, బోల్లెపల్లి తిరుపతి గౌడ్ పాల్గొన్నారు.

# సిపిని కలిసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన వెంట ఆర్ టిసి మాజీ జోనల్ చైర్మన్ జగన్మోహన్ రావు, లేబర్ అడ్వైజరీ బోర్డు మాజీ సభ్యులు నాగభూషణం, ప్రవీణ్, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈవి శ్రీనివాస్ రావు , కొత్తపల్లి ప్రసాద్ రావు , బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మండల సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో

# తేజస్వినికి ప్రథమ స్థానం

### హెచ్ఎం బండారు నరేందర్



కేసముద్రం, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ (సూర్య): జాతీ య సైన్స్ దినోత్సవాన్ని పుర స్కరించుకొని ఎస్ సీ ఈఆర్టీ, డీఈవో మహబూబాబాద్ ఆదేశాలతో ఎఫ్ పి ఎస్ అండ్ టిబి ఎస్ఎఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్లో నిర్వహించిన మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో ఇజిట కల్వల జడ్పీ హైస్కూల్ పాఠశాలలో 9వ తరగతి (ఇ. మీ )చదువుతున్న విద్యార్థిని కడారి తేజస్విని ప్రథమ స్థానం కైవసం చేసుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ తెలిపారు.శనివారం హెచ్ఎం బండారు నరేందర్ మాట్లాడుతూ.. తేజస్విని ఈనెల 20వ తారీకున జరగబోయే జిల్లాస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో పాల్గొనబోతుందని,భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం కు సంబంధించిన ప్రశ్నలకు సమాధానాలు రాసి మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించడం పట్ల పాఠశాల హెచ్ఎం. బండారు నరేందర్, పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు చీకటి వెంకట్రామ నర్సయ్య,రాగి బిక్షపతి ,వేముల నాగేందర్,ఉపాధ్యాయ బృందం తేజస్వినిని అభినందించారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



టేకుమట్ల ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ సూర్య : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సారధి,తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70వ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి టేకుమట్ల ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి,జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డిలు హాజరై కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన రథసారధి,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గడచిన పది సంవత్సరాలలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆ భగవంతున్ని వేడుకుంటున్నామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరుపతి, వైస్ ఎంపీపీ పోతన వేణి ఐలయ్య, బి ఆర్ ఎస్ మండల నాయకులు ఆది రఘు, పెరుమాండ్ల మొగిలి, సంగి రవి, పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి, కూర సురేందర్ రెడ్డి, మారం లింగారెడ్డి, బొల్లు సరోత్తమ్ రెడ్డి, పేర్కొరి నరసింహారావు, అభిరాజు, ఎల్ల స్వామి, నిమ్మల స్వామి, మారపల్లి కొమురయ్య, సంగీ శంకర్, మచ్చ మొగిలి, బి ఆర్ ఎస్ పార్టీ యూత్ నాయకులు నాన వేణి కుమారస్వామి, శాస్త్రాల రాజు, మహేందర్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు

# మొగుళ్ళపల్లి ఎస్ఐ తీగల మాధవ్‌గౌడ్‌కు ఆత్మీయ సన్మానం

### శాలువాతో ఘనంగా సత్కరిస్తున్న కొడారి రమేష్ యాదవ్



మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ సూర్య: మొగుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా ఇటీవలే బాధ్యతలను స్వీకరించిన ఎస్ ఐ తీగల మాధవ్ గౌడ్ ను బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొడారి రమేష్ యాదవ్ శనివారం పోలీస్ స్టేషన్ లోని తన చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి..శాలువాతో ఘనంగా సత్కరించి..శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. మండలంలో ఎలాంటి క్రైమ్ రేట్ పెరగకుండా ఉండేందుకు పోలీసులకు మా సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీ ఆర్ ఎస్ నాయకుడు ముడుపు రవీందర్ తదితరులున్నారు.

# సిఐని కలిసిన బిఆర్ఎస్ నాయకులు



ఆత్మకూర్ ఫిబ్రవరి 17, (సూర్య న్యూస్): ఆత్మకూరు మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో నూతన బాధ్యతలు స్వీకరించిన సీఐ ఆర్ సంతోష్ ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు . సిఐని కలిసిన వారిలో నాయకులు వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు పాపని రవీందర్, మాజీ మార్కెట్ చైర్మన్ కాంతాల కేశవరెడ్డి, మండల కో ఆప్షన్ నెంబర్ ఎండి అంకుస్, మార్కెట్ డైరెక్టర్ భాష బోయిన పైడి, సొసైటీ డైరెక్టర్ నత్తి సుధాకర్, భాష బోయిన సాగర్, పెరుమాండ్ల బిక్షపతి, కొమ్ము కుమారస్వామి తదితరులు ఉన్నారు.

# జాతరలో విస్తృత వైద్య సేవలు



### పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

### జాతరలో ఫుడ్ పాయిజన్ కాకుండా చూడాలి

### హెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా

### అత్యధికంగా 40 బైక్ అంబులెన్స్ ఏర్పాటు

### హెల్త్ డైరెక్టర్ ఆర్ వి కర్ణన్

ములుగు ప్రతినిధి/తాడ్వాయి ఫిబ్రవరి 17 మెజర్ న్యూస్ సూర్య: శనివారం మేడారం హరిత హోటల్ వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా ఐఏఎస్ , హెల్త్ డైరెక్టర్ ఆర్ వి కర్ణన్ ప్రత్యేక సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి అనసూయ సీతక్క హాజరయ్యారు. ఈ సంద్భంగా మంత్రి మాట్లాడుతూ మేడారం జాతరలో భక్తులకు విస్తృత వైద్య సేవలు అందించాలని భక్తుల రద్దీ పెరుగుతున్నా దృష్ట్యా వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండాలని అన్నారు. వైద్యులు దేవుడి తో సమానం అని అమ్మ జన్మిస్తే వైద్యులు పునర్జన్మ ఇస్తారని జాతర లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని వైద్య సదుపాయాలు, మందులు అందుబాటులో ఉండాలని అన్నారు. హెల్త్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ క్రిస్టినా మాట్లాడుతూ జాతర లో ముఖ్యంగా ఫుడ్ పాయిజన్ కాకుండా చూడాలని ఫుడ్ సేఫ్టీ అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని జాతరలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులు



భక్తులకు తెలిసే విధంగా సైన్ బోర్డ్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. గద్దెల ప్రాంగణం లో తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం లో 24/7 వైద్య సేవలు అందించాలని మెడిసిన్ కూడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. హెల్త్ డైరెక్టర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ 40 జి వి కే అంబులెన్సు సేవలు భక్తులకు నిరంతరం అందుబాటులో ఉంటాయని తెలిపారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలలో నిరంతరం వైద్య సిబ్బంది ఉండే విధంగా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జంపన్న వాగు పరిసర ప్రాంతాల్లో గజ ఈతగాళ్లు ఉండేలా చూడాలని ఎండలు తీవ్రంగా ఉన్నా నేపథ్యం లో క్యూ లైన్ లో ఉండే భక్తులకు ఓ ఆర్ ఎస్ అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ , జిల్లా వైద్య అధికారి డాక్టర్ అలేం అప్పయ్య , సామాజిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ జగదీష్ , ఏటూరు నాగారం ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ సురేష్ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఫైనాన్స్ కమిషన్ మెంబెర్‌గా మాలోత్ నెహ్రూ నాయక్

### హర్షంవ్యక్తం చేస్తున్నా కాంగ్రెస్ శ్రేణులు



సీరోల్ ఫిబ్రవరి 17: మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులుగా మాలోత్.నెహ్రూనాయక్ నియామకం అయ్యారు.ఈ మేరకు నియామక పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రాష్ట్ర ప్రభుత్వం ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ గా సిరిసిల్ల.రాజయ్య మెంబర్లుగా యం.నెహ్రూనాయక్ యం.రమేష్ సుధీర్ రెడ్డి నియామకం అయ్యారు. దీనితో డోర్నకల్ నియోజకవర్గ వ్యాప్తంగా నెహ్రూనాయక్ అభిమానులు వర్గీయులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు వేంనరేందర్ రెడ్డి ,డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ రాంచందర్ నాయక్ ,మహబూబాబాద్ శాసనసభ్యులు మురళి నాయక్ ,జిల్లా నాయకులు భూపాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జి.సంధ్యారాణి

### శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది



వరంగల్ జిల్లా ప్రతినిది ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ అదనపు కలెక్టర్ (రెవిన్యూ) గా జి. సంధ్యారాణి శనివారం బాధ్యతలు స్వీకరించారు.ఆర్డిఓ వాసు చంద్ర పరిపాలనాధికారి శ్రీకాంత్, కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షకులు, సంబంధిత రెవెన్యూ అధికారులు సిబ్బంది పుష్ప గుచ్చాలు అందించి అదనపు కలెక్టర్ కు స్వాగతం పలికారు ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ గతంలో రెవెన్యూ పరమైన అంశాలపై, ఎన్నికల విధులపై జిల్లా కలెక్టర్ సలహాలు సూచనలు పాటిస్తూ అధికారుల సమన్వయంతో చేసుకుంటూ సమర్థవంతమైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలపై డిఈకి వినతి



మహబూబాబాద్,టౌన్ ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ (సూర్య): మున్సిపాలిటీ పరిధిలోని 22,36 వార్డులతోపాటు పట్టణంలో కరెంటు స్తంభాలు హౌస్ హోల్డర్లకు కరెంటు మీటర్లు ఇవ్వాలని కోరుతూ సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయంలో మహబూబాబాద్ విద్యుత్ డిఈ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22 36 వార్డులతో పాటు పట్టణంలో వివిధ కాలనీలలో కొత్త విద్యుత్ స్తంభాలు వేయాలని డిఈ ని కోరారు.విద్యుత్ స్తంభాలు లేక వివిధ కాలనీలో వార్డుల్లో విద్యుత్ సమస్యలు అనేకంగా ఉన్నాయని వీటిని సత్వరమే పరిష్కరించాలని మున్సిపాలిటీ హౌస్ హోల్డర్లకు నెంబర్లు ఇచ్చిందని వీరందరికీ కొత్తగా కరెంటు మీటర్లు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు.పట్టణంలో అనేకమంది మీటర్లు లేక ఇల్లు నిర్మించుకొని చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు డిఈ పై అధికారుల దృష్టికి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి స్తంభాలు కొత్త మీటర్లు వేయాలన్నారు,స్పందించిన డిఈ మాట్లాడుతూ సమస్యను తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ కట్లోజు పాండురంగాచారి,చింతకుంట్ల వెంకన్న వీరవెల్లి రవి,వెలుగు శ్రావణ్,కేదాసు రమేష్,మంద శంకర్,భారత్,రమేష్ పాల్గొన్నారు

## జీఎంపీఎస్ నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ




కేసముద్రం, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ (సూర్య): గొర్రెలు,మేకల పెంపకం దారుల సంఘం నూతన సంవత్సర డైరీని శనివారం కేసముద్రం మండల అధ్యక్షులు కన్నెబోయిన రామకృష్ణ ఆధ్వర్యంలో ఎస్ ఐ వంశీధర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణ యాదవ్,మహేష్ యాదవ్ మాట్లాడుతూ.. గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రభుత్వం కొనసాగించాలని, మొదటి విడతలో గొర్రెల పంపిణీ చేసిన గత ప్రభుత్వం రెండవ విడతలో పూర్తిస్థాయిలో చేయలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండో విడత గొర్రెల కోసం డీడీలు కట్టిన వారికి ముందుగా గొర్రెలు అందజేసి అర్హులైన వారందరికీ గొర్రెల పంపిణీ చేయాలని కోరారు. కమ్యూనిటీ భవనాలు నిర్మించాలని, 50 ఏళ్ల నిండిన గొల్ల, కుర్మలకు పింఛన్ అందించాలని, ప్రమాదవశాత్తు మృతి చెందిన వారికి ఎక్స్‌గ్రేషియా రూ.15 లక్షలు అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తరాల వీరేష్ యాదవ్,కొల్లూరి మధుకర్,ఎసల్ల సత్యనారాయణ,ఏర్పుల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు



మరిపెడ, ఫిబ్రవరి 17,మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ డోర్నకల్ లో సమస్యల గురించి గళం విప్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ,ఇంటర్మీడియట్ కళాశాల ,పాలిటెక్నిక్, పారామెడికల్ ,ఐటి కాలేజీలు నియోజకవర్గ వ్యాప్తంగా లేవన సంగతిని ప్రభుత్వానికి వినిపించారు.మహబూబాబాద్ జిల్లాలో అత్యధికంగా మిరప పంటను సాగు చేస్తున్నారని గత పాలకులు విద్యాపరంగా వైద్యాపరంగా రైతులకు జరుగుతున్న అన్యాలకు ఎలాంటి సమస్యలు పరిష్కరించలేదన్నారు. గత ప్రభుత్వాలు రైతులకు ఎలాంటి మేలు కుర్చ లేదన్నారు.గతంలో తీసిన కాలువలకు నీళ్లు రాకపోవడం చాలా బాధాకరం ఆ కాలువలు ఇమ్మటి పిచ్చి మొక్కలు మొలుస్తున్నాయని వెంటనే వాటిని పరిష్కరించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన ప్రభుత్వ విప్ డోర్నకల్ రామచంద్రనాయక్ కి ప్రత్యేక ధన్యవాదాలు మరిపెడ మండల కాంగ్రెస్ యువజన నాయకుడు విజయ్ నాయక్ తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించాలన్నారు.

# కుల గణన పై అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం హర్ష నీయం



మహాదేవపూర్. ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్: కుల గణన పై అసెంబ్లీ లో ఏకగ్రీవంగా తీర్మానం చేయడం చారిత్రాత్మక మని బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. కామారెడ్డి అసెంబ్లీ ఎన్నికల ప్రచార సభలో కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ ఇచ్చిన హామీలో భాగంగా తెలంగాణ రాష్ట్ర శాసనసభలో శుక్రవారం బీసీ కుల గణనకు తీర్మానం ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించి కుల గణనకు 150 కోట్ల నిధులు కేటాయించడం చారిత్రాత్మక ఘట్టమని ఆయన అన్నారు.కుల గణన వల్ల రాజకీయంగా సామాజి కంగా వెనుకబడ్డ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల కు న్యాయం జరుగుతుందని కుల గణనకు తీర్మానం చేయడమే కాకుండా చట్టబద్ధత కల్పించాలని కుల గణన పూర్తి కాగానే బీసీల పంచాయతీరాజ్ రిజర్వేషన్లను 22 నుండి 42 శాతానికి పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. రాబోయే పార్లమెంట్ స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు ఎక్కువ అవకాశాలు కల్పించాలని ప్రతి మండలానికి బీసీ గురుకులాలను ఏర్పాటు చేసి సొంత భావనలను నిర్మించి బీసీ స్కాలర్షిప్ లు పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచార సభ కామారెడ్డి లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన బీసీ డిక్లరేషన్ తీర్మాన హామీని కూడా నెరవేర్చి అధిక నిధులు కేటాయించాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు శాసనసభలో తీర్మానం చేసి ఏకగ్రీవంగా ఆమోదింపజేసి నిధులు కేటాయించినందుకు కాంగ్రెస్ పార్టీకి సీఎం రేవంత్ రెడ్డికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## పదో తరగతి ఇంటర్నల్ మార్కుల పరిశీలన

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలం లోని పలు హైస్కూల్ పాఠశాలలను మండల ఇంటర్నల్ టీం అధికారులు బైరి సరళ, మానుపాటి పాపమ్మల ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. మండల ఇంటర్నల్ టీం అధికారులు లింగాపురం, కొనాపురం, ఉప్పరపెల్లి, కస్తూర్బా పాఠశాలలను సందర్శించడం జరిగింది. ఈ సందర్శనలో పదవ తరగతి విద్యార్థుల ఫార్మటివ్ మార్కుల రికార్డ్స్ ను, బుక్ రివ్యూ, ల్యాబ్ ఆక్టివిటీస్, క్రియేటివ్ ప్రోబ్లేమ్స్, కో కర్రిక్యూలర్ ఆక్టివిటీస్ తదితర అంశాల పై క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే ఉపాధ్యాయులకు తగు సూచనలు,సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంటర్నల్ టీం సభ్యులు పోలెపల్లి రవి, వేముల కిషోర్, ఎర రవీందర్, జగన్మోహన్, సంతోష్ కుమార్, సురేష్, ప్రధానోపాధ్యాయులు తేజావత్ జయ, సలీమ్, రవీందర్, మిట్టపల్లి జ్యోతి ఉపాధ్యాయులు తేజస్విని, పల్లవి, ఇంద్రకర్నాకర్ రెడ్డి, పిన్నింటి బాలజీరావు, వీరస్వామి, కుమారస్వామి, సీఆర్పీ లు సంపత్, హేమలత, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ కాకతీయ జూ పార్క్‌కు త్వరలో పెద్ద పులి, అడవి దున్న

### మంత్రి కొండా సురేఖ ఆదేశాలతో చర్యలు తీసుకుంటున్న అటవీశాఖ



వరంగల్ జిల్లా ప్రతినిది ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ కాకతీయ జూ పార్క్ కు త్వరలో కొత్త ఆకర్షణలు జతకానున్నాయి. జూ పార్క్ లో సౌకర్యాలతో పాటు, అదనంగా జంతువుల ప్రదర్శనను పెంచాలని ఇటీవల అటవీ పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈమేరకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.ఏప్రిల్ ఒకటి నుంచి కాకతీయ జూ పార్క్ లో పెద్ద పులితో పాటు అడవి దున్న, మరో రెండు రకాల జింకలను (హగ్ డీర్, బార్కింగ్ డీర్) సందర్శకులకు అందుబాటులో ఉంచుతామని చీఫ్ వైల్ లైఫ్ వార్డెన్ ఎం.సీ. పర్గెయిన్ తెలిపారు. ప్రస్తుతం జూ పార్క్ లో ఉన్న సౌకర్యాలు, అదనపు ఏర్పాట్లపై జిల్లా అధికారులతో కలిసి సమీక్షించారు. కొత్తగా ఏర్పాటు చేసిన పక్షుల కేంద్రాన్ని, బ్యాటరీ వాహనాన్ని ప్రారంభించారు.మంత్రి సూచనలతో కాకతీయ జూ పార్క్ ను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతామని అధికారులు తెలిపారు. సామాజిక బాధ్యత ద్వారా వివిధ సంస్థలు, వ్యక్తుల నుంచి నిధులను సమీకరించే మార్గాలను అన్వేషిస్తామని అన్నారు. గూడూరు అటవీ డివిజన్ పులిమడుగు వద్ద ఎకో టూరిజం క్యాంపింగ్ ను పర్గెయిన్ ప్రారంభించారు. పాకాల అభయారణ్యం అభివృద్ధి, సౌకర్యాలపై అధికారులతో సమీక్షించారు. అటవీ నేరాలు, వన్యప్రాణుల వేటపై (క్యాచ్ ద ట్రాప్) అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో చీఫ్ కన్జర్వేటర్ భీమా నాయక్, వరంగల్ డీఎఫ్ఓ భూక్యా లావణ్య, గూడూరు, మహబూబాబాద్ డివిజన్ అటవీ అధికారులు చంద్రశేఖర్, కృష్ణమాచారి, స్థానిక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో సమావేశం



కాటారం, ఫిబ్రవరి 17, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో అడ్డూరి బాబు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వేసవికాలంలో గ్రామాలలో వాటర్ సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఏమైనా సమస్యలు ఉంటే ముందుగానే తెలియపరచాలని కార్యదర్శులకు ఆదేశించారు. నర్సరీ లా జెర్మినేషన్ వివరాలు తెలుసుకొని అన్ని గ్రామపంచాయతీలో నర్సరీలలో షెడ్యూల్ ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం వాటరింగ్ చేయవలసిందిగా తెలియజేశారు. ఉపాధి హామీ పనులు ఎక్కువ మంది కూలీలతో పనులు చేయించాలని తెలిపారు. గ్రామాలలో ఎటువంటి సమస్యలు వచ్చిన వెంటనే తెలియపరచవలసిందిగా పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఆర్ ఉపేంద్రయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పట్టుదలతో చదవాలి..! మంచిపలితాలు సాధించాలి..!

### కొత్తూరు(సి) లో పదవతరగతి విద్యార్థులకు పరీక్షప్యాడ్‌లు, పరీక్షసామాగ్రి పంపిణీ

సీరోల్ ఫిబ్రవరి 17: మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా సీరోలు మండలం కొత్తూరు(సి) గ్రామంలోని జిల్లాపరిషత్ సెకండరీ పాఠశాల లో చదివి 10వ తరగతి పరీక్షకు హాజరుకానున్న విద్యార్థులకు శనివారం పరీక్షప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్లు, ఇతర పరీక్షసామాగ్రిని టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ అందజేశారు. ఈ ఆదివారం సి.హెచ్.శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కౌన్సిల్ సభ్యులు మలిశెట్టి వేణు ఆధ్వర్యంలో ఈ ముందస్తు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇస్లావత్ లచ్చిరాంనాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి పట్టుదలతో చదవాలని, మంచిఫలితాలు సాధించాలని కోరారు. మీ..తల్లిదండ్రులు, మీపై ఎన్నో ఆశలు పెట్టుకొని తాము కష్టపడుతూ మిమ్మల్ని చదివిస్తున్నారని, మీరు వారిని మనసులో తలుచుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత శ్రేణి ప్రమాణాలు కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని వారి శిక్షణలో మీరు భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. సమయాన్ని వృధా చేయరాదని, పరీక్షలు వచ్చేంతవరకు ప్రతి నిమిషాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాల నుండి పదవ తరగతి పరీక్షలు హాజరవుతున్న విద్యార్థిని విద్యార్థులందరికీ పరీక్ష సామాగ్రిని అందించారు. తన జన్మదినోత్సవం సందర్భంగా ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా కౌన్సిల్ సభ్యులు మలిశెట్టి వేణుకు, సీరోలు మండల టియుడబ్ల్యూజే(ఐజేయు)శాఖకు జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే(ఐజేయు) కురవి మండలఅధ్యక్షులు గుంటి సురేష్, సీరోలు మండల ప్రధానకార్యదర్శి మద్ది వీరన్న, మండల నాయకులు జెర్రిపోతుల మహేష్, పాఠశాల ఉపాధ్యాయబృందం, విద్యార్థులు పాల్గొన్నారు. రేపు పుట్టినరోజు జరుపుకోబోతున్న టియుడబ్ల్యూజే (ఐజేయు)జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ కు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.





## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



రేగొండ ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ సూర్య : రేగొండ, గోరి కొత్తపల్లి మండల కేంద్రాల్లో శనివారం బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ 70 వ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.రెండు మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మటిక సంతోష్, అంకం రాజేందర్ ల ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మది న వేడుకలు వేరువేరుగా వారి మండల కేంద్రాల్లో జరిపారు.ఈ వేడుకలకు జడ్పిటిసి సాయిని విజయ, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు.

## నర్సరీలలో షెడ్ నెట్‌లను ఏర్పాటు చేయాలి



పర్వతగిరి (ఫిబ్రవరి 17) సూర్య న్యూస్: మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులకు మరియు ఫీల్ అసిస్టెంట్లకు సమావేశం ఎంపీడీవో శంకర్ ఆధ్వర్యం లో నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.నర్సరీలలో ఉజ్చిఛ్ఛీ నెట్ లను వెంటనే ఏర్పాటు చేసి అన్ని బ్యాగులలో విత్తనాలు పెట్టాలని మరియు ఉపాధి హామీ కూలీలను ప్రతి గ్రామ పంచాయతీ నుండి 100 మంది వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపినారు ఎంపీ ఓ పాక శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే వేసవి కాలంలో నీటి ఎద్దడి రాకుండా మంచినీటి పైపులైన్ల రిపేర్లు చేయించి వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు ఏపీవో సుశీల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉపాధి హామీకి వచ్చే ఆర్థిక సంవత్సరానికి సరిపడా సెల్ఫ్ ఆఫ్ వరక్స్ తయారు చేసుకోవాలని తెలిపినారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కార్యదర్శులు ఫీల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ వల్ల కలిగే మేలును

# కక్షిదారులకు తెలపండి

### హనుమకొండ ఇన్చార్జి న్యాయమూర్తి బి శ్రీదేవి

వరంగల్ లీగల్ ఫిబ్రవరి 17: మేజర్ న్యూస్ (సూర్య) లోక్ అదాలత్ వల్ల కలిగే మేలు ను ఆయా కక్షిదారులకు వివరంగా తెలపాలని హనుమకొండ జిల్లా ఇన్చార్జి న్యాయమూర్తి, రెండవ అదనపు జిల్లా జడ్జి బి శ్రీదేవి అన్నారు. వచ్చే నెల మార్చి 9 న నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ సన్నాహక సమావేశం ఇక్కడి హనుమకొండ జిల్లా న్యాయ సేవ సదన్ లో ఇన్సూరెన్స్ న్యాయవాదులు,పబ్లిక్ ప్రాసిక్యూటర్లు,పోలీసు అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో న్యాయమూర్తి బి శ్రీదేవి మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ ను మార్చి 9న (శనివారం) హనుమకొండ జిల్లా కోర్టుతో సహా, పర్కాల మండల కోర్టులో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని తెలిపారు. కక్షిదారులు తమ వీలును బట్టి తమ కేసులను రాజీ కుదుర్చుకోవలసిందిగా సూచించాలని విజ్ఞప్తి చేశారు. రాజీపడదగు క్రిమినల్, సివిల్ కేసులు, భూ తగాదాల కేసులు, మోటార్ వెహికిల్ యాక్సిడెంట్ కేసులు, వివాహ,కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్, డిజాస్టర్ మేనేజ్మెంట్ కేసులు, ఎక్సైజ్ కేసులు, విద్యుత్ చోరీ, కన్స్యూమర్ ఫోరమ్ కేసులు, ట్రాఫిక్ ఈ-ఛాలన్ కేసులు, ప్రీ- లిటిగేషన్ కేసులు, ఇతర రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలుపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు కక్షిదారులు హాజరు అయ్యి, తమ కేసులను పరిష్కరించుకునేలా సిద్ధం కావాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు కక్షిదారులు తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి, రాజీ కుదుర్చుకోవాలని కక్షిదారులను కోరారు. రాజీపడదగు కక్షిదారులు తమ న్యాయవాదులతో కోర్టులకు నేరుగా హాజరు కావాలని తెలిపారు.ఈ జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో హనుమకొండ ప్రధాన సహాయ న్యాయమూర్తి బి.శ్రీనివాసులు, హనుమకొండ జిల్లా న్యాయ సేవా సంస్థ ఇన్చార్జి కార్యదర్శి జె.ఉపేందర్ రావు, హనుమకొండ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వై.శ్యాంసుందర్ రెడ్డి పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ఎక్సైజ్ శాఖ అధికారులు, ఇన్సూరెన్స్ అధికారులు, న్యాయవాదులు, బ్యాంకు చిట్ ఫండ్ మేనేజర్లు, కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.






# పార్లమెంట్ ఎన్నికల్లో పాలకుర్తి కాంగ్రెస్ సత్తా చాటాలి..!

**ప్రతి యూత్ కాంగ్రెస్ నాయకుడు కష్టపడి పని చేయాలి**

**కష్టపడిన ప్రతి కార్యకర్తను కాపాడుకుంటాం**

**ఝాన్సీ రాజేందర్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆడ బిడ్డలందరికీ పట్టుచీరలు పంపిణీ**

**యూత్ కాంగ్రెస్ నాయకులు ముందుండాలని సూచన**

**యూత్ కాంగ్రెస్ నాయకులకు దిశా నిర్దేశం చేసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ**



పాలకుర్తి, పిబ్రవరి 17 (మేజర్ న్యూస్ సూర్య ): వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పాలకుర్తి కాంగ్రెస్ సత్తా చాటాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీ రాజేందరెడ్డి ఆదేశానుసారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాస్ హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. యూత్ కాంగ్రెస్ నాయకుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్ తో కలిసి ఆయన మాట్లాడుతూ రాబోయే ఎమ్మెల్సీ,ఎంపీ,సర్పంచ్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకోని ప్రతి ఒక్క యూత్ కాంగ్రెస్ నాయకుడు వారి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసే విధంగా కృషి చేయాలని సూచించారు. కష్టపడ్డ ప్రతి ఒక్క యూత్ కాంగ్రెస్ నాయకునికి అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. తెలంగాణ రాష్ట్రంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఎలక్షన్లో కీలక పాత్ర పోషించి అధికారమే లక్ష్యంగా పనిచేశారని గుర్తు చేశారు.ఎంపీ ఎలక్షన్లో 17 సీట్లకు గాను 17 సీట్లు గెలిపించే విధంగా మీ వంతు ప్రయత్నం చేయాలని గ్రామాలలో ఉన్న ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ వారి ఓట్లను కూడా కాంగ్రెస్ పార్టీకి వేసే విధంగా కృషి చేయాలని కోరారు. అలాగే హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గం ఆడ బిడ్డలందరికీ పట్టుచీరలు పంపిణీ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్,ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి,మండల యువజన ఉపాధ్యక్షులు రాజు, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జలగం కుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గాదెపాక భాస్కర్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడ్యా భాస్కర్ నాయక్,బిసి సెల్ అధ్యక్షులు బైకాని ఐలేష్ యాదవ్,పాలకుర్తి పట్టణ యువజన అధ్యక్షులు కత్తుల నరేష్, కమ్మగాని మహేష్, రాజు, బాబు, అశోక్, రవి, శ్రవణ్, నరేష్, నాగరాజు, మధు, కుమార్, అనిల్, నాగన్న, తదితర అన్ని గ్రామాల గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

